క్లుప్తంగా

ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధం

కొత్తకోట రూరల్‌: మండల పరిధిలోని ముమ్మళ్లపల్లికి చెందిన నాగబుచ్చన్న రెండు ఎకరాల గడ్డికి ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు నాగబుచ్చన్నకు ఫోన్‌ చేసి సమాచారం ఇచ్చారు. బాధితుడు పొలం వద్దకు చేరుకుని మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేశాడు. మంటలు విపరీతంగా ఎగిసిపడటంతో ఫైర్‌ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్‌ ఇంజిన్‌ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రూ.10 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

‘పేద ప్రజల గొంతుక సీపీఐ ఎమ్మెల్యే’



పాన్‌గల్‌: ఖమ్మం జిల్లా కొత్తగూడెం నుంచి 26 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం సాంబశివరావు అసెంబ్లీలో పేద ప్రజల గొంతుక కానున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్‌ అన్నారు. ఆదివారం మండలంలోని కేతేపల్లిలో ఎమ్మెల్యేగా కూనమనేని విజయం సాధించడంపై బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీపీఐ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన సాంబశివరావు ఎన్నో ప్రజా సమస్యలు ఆయన అనుభవంతో అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలన్నారు. ఆయన గెలుపుతో అసెంబ్లీలో సీపీఐ వాణి వినిపించబోతుందన్నారు. కొల్లాపూర్‌ నియోజకవర్గంలో సీపీఐ మద్దతుతో గెలిచిన మాజీ మంత్రి జూపల్లి ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులతో కలిసి అడుగులు వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుర్మయ్య, ఏఐవైఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌, భారత మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పెద్ద హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



అమరచింత: ఇన్నాళ్లు నిరంకుశ ప్రభుత్వ పాలనలో విసిగిన ప్రజలు తమకు అనువైన పార్టీకి అధికారం ఇచ్చారని ఇకపై రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుందని టీపీసీసీ గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్‌ కేశం. నాగరాజ్‌ గౌడ్‌ అన్నారు. మక్తల్‌ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్‌ పార్టీ బలపర్చిన అభ్యర్థి వాకిటి శ్రీహరిని ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించడం చారిత్రాత్మకం అన్నారు. బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వడంతో నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కాంగ్రెస్‌ జెండాలతో యువకుల జోష్‌...

పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్‌ పార్టీ విజయోత్సవ ర్యాలీలో యువకులు కాంగ్రెస్‌ పార్టీ జెండాలను పట్టుకొని చిందేశారు. రేవంత్‌ రెడ్డి నాయకత్వంలో యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయని సంబురంతో పట్టణ పుర వీధుల వెంట నృత్యాలు చేస్తూ.. ఊరేగింపులో పాల్గొన్నారు.

మూసాపేటలో మధుసూదన్‌రెడ్డికే మొగ్గు

అడ్డాకుల: మూసాపేట మండలంలో కాంగ్రెస్‌ పార్టీకి ఆధిక్యత లభించింది. మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 7,543 ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 7,283 ఓట్లు లభించాయి. దీంతో 260 ఓట్ల ఆధిక్యత కాంగ్రెస్‌కు దక్కినట్లయింది. కాంగ్రెస్‌కు వేములలో 464 ఓట్లు, జానంపేటలో 324 ఓట్లు, కొమిరెడ్డిపల్లిలో 201 ఓట్లు, మూసాపేటలో 145 ఓట్లు, నందిపేటలో 108 ఓట్ల ఆధిక్యత లభించింది. బీఆర్‌ఎస్‌కు నిజాలాపూర్‌లో 482 ఓట్లు, తిమ్మాపూర్‌లో 218 ఓట్లు, తుంకినీపూర్‌లో 180 ఓట్లు, పోల్కంపల్లిలో 136 ఓట్ల మెజార్టీ దక్కింది. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్‌ రూరల్‌ మండలంలో గాజులపేట గ్రామంలోనే బీఆర్‌ఎస్‌కు 702 ఓట్ల భారీ ఆధిక్యత లభించింది. కాగా మూసాపేట మండల వ్యాప్తంగా బీజేపీకి 919 ఓట్లు లభించాయి. ఈ పార్టీకి వేములలో అత్యధికంగా 253 ఓట్లు, నిజాలాపూర్‌లో 136 ఓట్లు దక్కాయి.

అడ్డాకులలో బీఆర్‌ఎస్‌కు ఆధిక్యత

అడ్డాకుల: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మండలంలో బీఆర్‌ఎస్‌కు స్వల్ప ఆధిక్యత లభించింది. మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కు 8,180 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 8,026 ఓట్లు లభించాయి. దీంతో 154 ఓట్ల స్వల్ప ఆధిక్యత బీఆర్‌ఎస్‌కు దక్కినట్లయింది. కందూర్‌లో 115 ఓట్లు, ముత్యాలంపల్లిలో 154 ఓట్లు, వర్నెలో 20 ఓట్లు, గుడిబండలో 79 ఓట్లు, తిమ్మాయిపల్లిలో 59 ఓట్లు బీఆర్‌ఎస్‌కు మెజార్టీ దక్కింది. కాంగ్రెస్‌కు అడ్డాకులలో 110 ఓట్లు, శాఖాపూర్‌లో 81 ఓట్లు, కాటవరంలో 133 ఓట్లు, తిమ్మాయిపల్లి తండాలో 81 ఓట్లు, రాంచంద్రాపూర్‌లో 54 ఓట్ల ఆధిక్యం దక్కింది.



పాన్‌గల్‌లో టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్‌ నాయకులు



కొత్తకోటలో సంబరాలు జరుపుకొంటున్న కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్‌ జోరు



విజయకేతనంతో వస్తున్న తూడి మేఘారెడ్డి

‘సాక్షి’ నెట్‌వర్క్‌: అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్‌ నాయకులు అన్నిచోట్ల విజయ ఢంకా మోగించారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌ అభ్యర్థి తూడి మేఘారెడ్డి 25,320 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. దేవరకద్రలో బీఆర్‌ఎస్‌ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై, కాంగ్రెస్‌ అభ్యర్థి మధుసూదన్‌ రెడ్డి స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై, కాంగ్రెస్‌ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు విజయం సాధించారు. మక్తల్‌లో బీఆర్‌ఎస్‌ అభ్యర్థి చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డిపై, కాంగ్రెస్‌ అభ్యర్థి వాకిటి శ్రీహరి విజయం సాధించారు.

■ వనపర్తి నియోజకవర్గ అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గోపాల్‌పేట కాంగ్రెస్‌ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు.

■ మదనాపురం మండలంలోని దుప్పల్లి, దనాపురం, దంతనూర్‌, అజ్జకొల్లు, కొత్తపల్లి, కొన్నూరు, గోవిందహళ్లి, తదితర గ్రామాల్లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు.

■ కొల్లాపూర్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాన్‌గల్‌ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు టాపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకొన్నారు.

■ కాంగ్రెస్‌ పార్టీ మాట ఇచ్చిందటే శాసనమని.. మాట తప్పం.. మడమ తిప్పమని.. వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు అన్నారు. ఆత్మకూర్‌లో కాంగ్రెస్‌ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. గంగాధర్‌గౌడ్‌, తులసిరాజ్‌, పరమేష్‌, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

■ ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో అప్పారెడ్డిపల్లి, కమాలొద్దీన్‌పూర్‌ తదితర గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

■ పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

■ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా జి.మధుసూదన్‌రెడ్డి విజయం సాధించడంతో కొత్తకోట, వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. సత్యారెడ్డి, రావుల సురేంద్రనాథ్‌ రెడ్డి, పి.కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

■ నర్వ మండలంలో, మండల కేంద్రంలో, మాగనూర్‌ మండల కేంద్రంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న బాణాసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మక్తల్‌ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవడం ఖాయమన్నారు.

కొల్లాపూర్‌లో రౌండ్‌ల వారీగా పోలైన ఓట్లు

రౌండ్‌ సంఖ	జూపల్లి కృష్ణారావు (కాంగ్రెస్‌)	బీరం హర్షవర్ధన్‌రెడ్డి (బీఆర్‌ఎస్‌)	ఎల్లేని సుధాకర్‌రావు (బీజేపీ)
1.	4,824	3,499	1,035
2.	4,973	3,466	1,114
3.	4,403	3,213	1,387
4.	3,803	2,321	1,825
5.	4,332	3,736	1,291
6.	4,491	3,293	916
7.	4,360	2,811	1,276
8.	5,433	2,961	726
9.	4,983	2,633	1,592
10.	5,285	3,055	1,327
11.	5,044	3,099	730
12.	4,382	3,342	916
13.	5,172	3,281	542
14.	4,647	3,474	683
15.	4,760	4,140	1,062
16.	4,708	3,479	870
17.	4,925	3,535	920
18.	5,142	3,532	930
19.	4,886	3,145	653
20.	879	650	131
మొత్తం	91,853	62,872	20,006
పోస్టల్‌ బ్యాలెట్‌ ఓట్లు ఇలా...			
	1,019	374	130



గోపాల్‌పేటలో ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్‌ పార్టీ నాయకులు



ఆత్మకూర్‌లో సంబరాలు జరుపుకొంటున్న కాంగ్రెస్‌ నాయకులు



దుప్పల్లిలో సంబరాలు జరుపుకొంటున్న కాంగ్రెస్‌ పార్టీ నాయకులు

వనపర్తి రౌండ్ల వారీగా వివరాలు

రౌండ్లు	బీజేపీ	బీఆర్‌ఎస్‌	కాంగ్రెస్‌
01	375	5,065	4,348
02	418	4,304	4,398
03	458	3,613	3,634
04	385	3,784	4,205
05	404	3,965	6,352
06	470	3,772	5,855
07	422	4,097	4,364
08	469	3,700	4,677
09	601	2,997	4,612
10	691	2,964	4,703
11	379	3,160	4,363
12	369	3,394	5,087
13	213	4,317	4,877
14	319	3,478	5,096
15	568	3,442	6,083
16	526	3,696	4,938
17	395	3,898	5,663
18	343	4,232	5,664
19	294	3,761	4,655
20	353	4,124	5,617
21	525	4,918	5,250
22	55	588	1,028
పోస్టల్‌ బ్యాలెట్‌	151	526	1646
మొత్తం	9,185	81,795	1,07,115

మక్తల్‌ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి సంబంధించి రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు..

	బీఆర్‌ఎస్‌	బీజేపీ	కాంగ్రెస్‌
01	2,962	2,789	3,375
02	3,325	3,123	2,623
03	3,525	2,964	1,997
04	2,460	1,732	2,949
05	2,786	1,473	3,778
06	2,634	1,676	2,505
07	3,119	2,011	3,000
08	2,855	1,498	4,439
09	3,401	1,897	3,916
10	2,719	2,537	3,747
11	2,891	1,880	4,056
12	2,179	2,075	4,070
13	2,161	1,874	4,409
14	3,209	2,130	4,462
15	2,333	2,542	3,995
16	2,440	1,828	3,515
17	2,152	3,078	3,871
18	3,145	2,273	3,969
19	2,805	2,162	4,401
20	3,026	3,056	4,125
21	1,165	632	1,084
మొత్తం	57,392	2,454	45,456

ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..



మక్తల్‌లో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులు

మక్తల్‌: నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని కాంగ్రెస్‌ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం కౌటింగ్‌ ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి మయాంక్‌ మిట్టల్‌ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నియోజకవర్గం నుంచి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందగా.. ఆయన ఆదివారం కౌంటింగ్‌ కేంద్రం నుంచి నేరుగా మక్తల్‌ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వేద పండితులు ఆయన్ను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం మక్తల్‌లో అంబేద్కర్‌ చౌరస్తాలో కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. నేరుగా బారీ ర్యాలీతో ఇంటికి చేరుకున్నారు. అనంతరం వాకిటి శ్రీహరిని శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్‌ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణపేట జెడ్పీచైర్మన్‌ వనజమ్మ, జెడ్పీవైస్‌చైర్‌పర్సన్‌ సీతాదయాకర్‌ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాగరాజుగౌడ్‌, రవికుమార్‌యాదవ్‌ పాల్గొన్నారు.

77 ఏళ్ల తర్వాత స్థానికుడికి పట్టం..

మక్తల్‌: మక్తల్‌ మేజర్‌ సర్పంచ్‌గా.. అంచెలంచెలుగా గెలుపొంది ప్రస్తుతం మక్తల్‌ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి గెలుపొందారు. 1996 నుంచి 2001 వరకు మక్తల్‌ మండలం కాంగ్రెస్‌ కార్యదర్శిగా పని చేశారు. 2001 నుంచి 2006 సంవత్సరం వరకు మక్తల్‌ మేజర్‌ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2014–2018 వరకు మక్తల్‌ జెడ్పీటీసీగా ఎన్నికయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌ జిల్లా జెడ్పీఫ్లోర్‌ లీడర్‌గా ఎన్నికయ్యారు. 2014 నుంచి 2018 వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2022లో కాంగ్రెస్‌ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ నుంచి టికెట్‌ పొంది మక్తల్‌ నుంచి పోటీ చేసి బారీ మెజార్టీతో గెలుపొందారు. మక్తల్‌ నియోజకవర్గం 1952 అసెంబ్లీగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మక్తల్‌ స్థానిక వ్యక్తి లేకపోవడం గమనార్హం. దాదాపు 71 ఏళ్ల నుంచి స్థానికుడికి కాకుండా బయటి వారికే మక్తల్‌ ప్రజలు పట్టం కట్టారు. ప్రస్తుతం మక్తల్‌ ప్రజలు స్థానికుడికి పట్టం కట్టారు.

74,917 ఓట్లతో విజయం

మక్తల్‌ నియోజకవర్గంలో 2,42,254 ఓట్లు ఉండగా.. వాకిటి శ్రీహరికి 74,286 ఓట్లు, పోస్టల్‌ బ్యాలెట్లు 631 పోలయ్యాయి. సిట్టింగ్‌ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్‌ అభ్యర్థి చిట్టెం రాంమోహన్‌రెడ్డికి 57,292 ఓట్లు పోలయ్యాయి.

తెలంగాణ ఫలితాలు చారిత్రాత్మకం

అమరచింత: రాష్ట్ర ప్రజలు ఇచ్చిన ఎన్నికల ఫలితాలు చారిత్రాత్మకమని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించడం హర్షనీయమంటూ ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విజయరాములు మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్లు వేయకపోవడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అలాంటి నియంత పాలనకు ప్రజలు, నిరుద్యోగులు, యువకులు సరైన గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్‌ పార్టీ పరిపాలన చేపట్టాలని కోరారు. ప్రజాపక్షాన ఉంటూ ప్రజల కోసం పోరాటం చేస్తూ.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో ప్రజా సేవకు ముందుంటామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అబ్రహం, భాస్కర్‌, రఘు, శ్యాంసుందర్‌, రవీందర్‌ పలువురు పాల్గొన్నారు.



అమరచింతలో సీపీఐ ఆధ్వర్యంలో సంబురాల్లో పాల్గొన్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విజయరాములు

శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఖిల్లాఘనపురంలో...

వనపర్తిటౌన్‌: మలిదశ ఉద్యమానికి తన ఆత్మాహుతితో ఆజ్యం పోసిన శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగాణ ప్రజలు మరువరని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్‌ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్‌ కళాశాల ఆవరణలో శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజారామ్‌ప్రకాశ్‌ మాట్లాడారు. శ్రీకాంతాచారి ఆత్మాహుతితో తెలంగాణ సమాజం ఏకోన్ముఖంగా కదిలిందని చెప్పారు. కార్యక్రమంలో కవి నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్‌ మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్‌ చుక్కరాజు, ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా నాయకులు బాలేమియా, ప్రజా సంఘాల ప్రతినిధులు వెంకటస్వామి, పరమేశ్వరచారి, గంగాధరచారి, సత్యం చారి, వెంకటేశ్వర చారి, కిరణ్‌ చారి, వీణచారి, మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం ఖిల్లాఘనపురంలో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ మండల సంఘం అధ్యక్షుడు కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఖిల్లాఘనపురం బస్టాండ్‌ వద్ద శ్రీకాంతాచారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడారు. శ్రీకాంతాచారి విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడన్నారు. బండరి మల్లేష్‌, రాజు, రమేష్‌ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా..



భూత్పూర్‌లో మధుసూదన్‌రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్‌ నాయకులు

భూత్పూర్‌: బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో కాంగ్రెస్‌ కార్యకర్తను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, ఇప్పుడు ప్రతిఒక్కరికీ తాను అండగా ఉంటానని దేవరకద్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన జి. మధుసూదన్‌ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండల కాంగ్రెస్‌ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. టపాసులు, బాణ సంచాలు కాల్చి పెద్ద ఎత్తున స్వాగతించారు. అనంతరం భూత్పూర్‌ చౌరస్తాలో మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. సోనియా గాంధీ, రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రూరల్‌ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నవీన్‌ గౌడ్‌, మాజీ మండల అధ్యక్షుడు వెంకట్‌ నర్సింహారెడ్డి ఉన్నారు.

రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న డీఎస్పీ

అడ్డాకుల: మండలంలోని కందూర్‌ రామలింగేశ్వర స్వామిని ఆదివారం రాత్రి డీఎస్పీ బంటు కిషన్‌ సందర్శించారు. ఆలయాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేయించిన డీఎస్పీ శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం గౌరమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. కాగా ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.



ఆర్థిక సాయం అందజేత

పెబ్బేరు రూరల్‌: మండలంలోని రంగాపురానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్‌ ద్యాపర్ల రాముడు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌ నాయకులు రామచంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలసి గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుంటుంబాని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వారి వెంట కాంగ్రెస్‌ నాయకులు చంద్రయ్య, వెంకటేష్‌ లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.

